# హైదరాబాద్‌లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**◆ వరంగల్ కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు ప్రదానం**

**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు, చేనేత రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ చేనేత కళాకారులు గోరంట్ల రాజు, కంచ సమత లకు ప్రతిష్టాత్మకమైన 'కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులు' అందజేసి ఘనంగా సత్కరించారు. తుమ్మల నాగేశ్వరరావు (చేనేత, జౌళి శాఖ మంత్రి), ధనసరి అనసూయ సీతక్క (పంచాయతీ రాజ్ శాఖ మంత్రి),



దూడం వెంకటరమణ (చేనేత కార్పొరేషన్ చైర్మన్), జక్కని అనిత (వైస్ చైర్మన్), చిప్ప వెంకటేశ్వర్లు నేత (టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్),మాజీ శాసనసభ్యులు ఈరవత్రి అనిల్, వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి, కమర్తపు మురళి, గడ్డం జగన్నాథం, కందకట్ల స్వామి, మచ్చ వరలక్ష్మి, అంకం శ్రీనివాస్, మాసన రవికుమార్






# 8న కాకతీయ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఎన్నిక

**విజయవంతం చేయాలని అధ్యక్షుడు గడదాసు మణికంఠ పిలుపు**



**వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** వరంగల్ జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, నూతన కమిటీ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాకతీయ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన వరంగల్ జిల్లా కమిటీ ఎనికలు నిర్వహించనున్నట్లు ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు మణికంఠ తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 8న ఉదయం 10:00 గంటలకు వరంగల్ పోచమ్మ మైదానం సమీపంలోని జికోటియా కాంప్లెక్స్ మూడవ అంతస్తులో ఉన్న 'మణి మార్షల్ ఆర్ట్స్ అండ్ ఫిట్నెస్ అకాడమీ' వేదికగా ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడు మణికంఠ మాట్లాడుతూ.. నూతన కమిటీలో చేరాలనుకునే ఆసక్తి గల వారు, కిక్ బాక్సింగ్ రంగంలో రాణించాలనుకునే క్రీడాకారులు అందరూ ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆహ్వానించారు. జిల్లా స్థాయిలో క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోటీలు నిర్వహించడంతో పాటు వారిని రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఆదర్శ గ్రామ నిర్మాణమే లక్ష్యం

**◆ బాలవికాస ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు**

**జమ్మికుంట, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ ఆకాంక్షించిన విధంగా, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే ప్రతి గ్రామస్థుడి భాగస్వామ్యం అత్యంత అవసరమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో 'ఆదర్శ గ్రామం – ఆవశ్యకత' అంశంపై ప్రత్యేకంగా మినీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సమిష్టి నిర్ణయాలు, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని పబ్బు సులోచన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మక్కమల్ల తిరుమల–వెంకటేష్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమైన సువర్ణావకాశం అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులందరితో కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఉపసర్పంచ్ కస్తూరి



శ్రీనాథ్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే కార్యక్రమం అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధి కోసం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, కారోబార్ లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, వార్డు సభ్యులు సురేష్, సాయిరాం, హసీనా, శ్రీనివాస్, సాగరిక, కళ్యాణి, రాజమణి, శశివదన, ఆంజనేయులు, చంద్రమౌళి, రాజు, అలాగే ఆశా వర్కర్లు, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు, యువజన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


# చేనేత కార్మికులకు సన్మానం



**హసన్‌పర్తి, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో జాతీయ చేనేత కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్ పర్తి పారిశ్రామిక ఉత్పత్తుల సంఘంలో చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్ డాక్టర్ దీవి అజిత్ కుమార్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీక అని, చేనేత కార్మికులు తమ కృషితో దేశ వారసత్వాన్ని భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. నేటి ఆధునిక యుగంలో కూడా చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చేనేత కార్మికుల సంక్షేమానికి సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం చేనేత కార్మికులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దికొండ భిక్షపతి, కందకట్ల కుమారస్వామి, కనుకుంట్ల సతీష్, డాక్టర్ శేఖర్, కృపాకర్, తోట సంపత్, దికొండ భిక్షపతి, కందకట్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్ టిఎక్స్ ఆసుపత్రిలో డీఎంహెచ్ఓ తనిఖీ

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ప్రముఖ టిఎక్స్ ఆసుపత్రిపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల తీరును, రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ విభాగాలు, ఔట్ పేషెంట్ సేవలు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, టారిఫ్ బోర్డులు, లిఫ్ట్ సౌకర్యాలు మరియు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను డీఎంహెచ్ఓ పరిశీలించారు. కేవలం వసతులే కాకుండా, ఆసుపత్రిలోని హెచ్ఆర్



డాక్యుమెంట్లు, పీసీ & పీఎన్‌డీటీ నిబంధనల అమలు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించారు.



క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ ప్రకారం ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా డా. పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆసుపత్రి యాజమాన్యం చట్టపరమైన అన్ని నిబంధనలను విధిగా పాటించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే సీఈఏ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో డీఎంహెచ్ఓ వెంట పీఓ–సీఈఏ డా.వి. సాయిబాబా, పీఓ– పీసీ అండ్ పీఎన్ డీటీ డాక్టర్ శ్రీకళ, పీఓ–ఎన్ సీడీ డాక్టర్ ఆశ్రిత, ఎస్ పీహెచ్ఓ డాక్టర్ ఎస్.సంధ్యారాణి, డాక్టర్ శ్రీలక్ష్మి, అలాగే డిప్యూటీ డెమోలు పి. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** జిల్లా కేంద్రంలోని పద్మశాలీ టౌన్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. చేనేత రంగానికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీపీఎస్ మహబూబాబాద్ గౌరవ అధ్యక్షుడు అనుముల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు గద్దె రవి, జిల్లా యువజన అధ్యక్షుడు అనుముల సిద్ధార్థ, అనుమాల వెంకటేశ్వర్లు, ముల్క కృష్ణమూర్తి, బొమ్మ వెంకటేశ్వర్లు, చలమల్ల నారాయణ, డాక్టర్ పరికిపండ్ల అశోక్, టౌన్ జనరల్ సెక్రటరీ కురపాటి శ్రీనివాస్, రాపాక కృష్ణ, జడల యాదగిరి, కూషాది కరి తదితరులు పాల్గొన్నారు.